# సాహో బ్యూటీ సందడి

సాహో నటి శ్రద్ధా కపూర్ సౌదీ అరేబియాలో జరుగుతున్న రెడ్ సీ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో పాల్గొన్నారు. రెడ్ కార్పెట్‌పై శ్రద్ధా కపూర్ నడుస్తూ ఇండియన్ సినిమాకి ప్రాతినిధ్యం వహించారు. శ్రద్ధా విభిన్నమైన ఫల్గుణీ పీకాక్ డిజైన్‌తో పాటు, స్టైలిష్ మేకోవర్‌లో కనిపించి కన్నుల విందు చేశారు. రెడ్ కార్పేట్‌పై శ్రద్ధా కపూర్‌కి అనూహ్యంగా హాలీవుడ్ స్టార్ ఆండ్రూ గార్ఫీల్డ్‌తో ఫొటోలకు ఫోజ్‌లు ఇచ్చే అవకాశం దక్కింది. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. హాలీవుడ్ సూపర్ హిట్ సిరీస్ స్పైడర్‌మాన్ తాజా సిరీస్ నటుడు ఆండ్రూ గార్ఫీల్డ్‌తో కలిసి రెడ్ సీ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో రెడ్ కార్పెట్‌పై నడిచిన శ్రద్ధా కపూర్ తన ఆనందాన్ని సోషల్ మీడియా ద్వారా పంచుకుంది. ఈ ఫోటోలను కొందరు నమ్మలేక పోతున్నాం అంటూ కామెంట్స్ చేస్తున్నారు. మరికొందరు నువ్వు మరోసారి స్త్రీ 2 సినిమాలోని మాయా జాలాన్ని ప్రదర్శిస్తున్నావా అంటూ ఫన్నీగా ప్రశ్నించారు. ఈమె ఇటీవల స్త్రీ 2 సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఆమె నుంచి రాబోతున్న సినిమాలపై ప్రేక్షకుల్లో, ఇండస్ట్రీ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.





# అల్లు అర్జున్‌కి రెండో జాతీయ అవార్డు!

అల్లు అర్జున్, సుకుమార్ కాంబోలో వచ్చిన పుష్ప 2. సినిమాకు బాలీవుడ్ నుంచి పలువురి మద్దతు లభించింది. కొందరు సినిమా ఇండస్ట్రీకి చెందిన వారు స్పందిస్తూ పుష్ప 2 సినిమా హిందీలో సాధించిన విజయానికి షాక్ అవుతున్నామని కామెంట్స్ చేస్తున్నారు. తాజాగా బాలీవుడ్ హీరోయిన్, తెలుగు ప్రేక్షకులకు ఐటెం సాంగ్స్‌తో సుపరిచితం అయిన ఊర్వశి రౌతేలా ఈ సినిమాపై చాలా పాజిటివ్‌గా తన అభిప్రాయంను వ్యక్తం చేసింది. సినిమాలోని జాతర సన్నివేశం చాలా బాగుంది. ఆ సీన్‌లోని అత్యుత్తమ ప్రదర్శనకు, అద్భుతమైన నటనకు రెండో సారి జాతీయ అవార్డు వస్తుందనే నమ్మకం కలుగుతుంది. సినిమా టీం మెంబర్స్ అందరికీ అభినందనలు తెలిపారు. మరోవైపు అల్లు అర్జున్‌కి మాత్రమే కాకుండా సినిమాకు రెండు మూడు జాతీయ అవార్డులు రావాల్సిందే అంటూ అల్లు ఫ్యాన్స్ అంటున్నారు.



### హనుమాన్ హీరో మూవీలో
# ఆర్ఆర్ఆర్ హీరోయిన్




హీరో తేజ సజ్జ చేస్తున్న బిగ్గెస్ట్ ప్రాజెక్ట్ "మిరాయ్" . ఈ సినిమాలో చాలా మంది స్టార్ నటులు స్క్రీన్ షేర్ చేసుకుంటుండగా ఇప్పుడు ఆర్ఆర్ఆర్ నటి శ్రియ శరన్ కనిపించనున్నట్టుగా తెలుస్తోంది. శ్రియ ఈ చిత్రంలో ఒక స్పెషల్ సాంగ్ కి కనిపించనుంది. అధికారిక క్లారిటీ కూడా తర్వాత రానుంది. చిత్ర సంగీత దర్శకుడు గౌర హరి. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాత.

# నాగచైతన్యకు జోడిగా శ్రీలీల?



శ్రీలీల మరో మంచి చాన్స్ కొట్టేసిందని టాక్. తాజాగా నాగచైతన్య సినిమాలోనూ ఒక ఆఫర్ దక్కించుకుందని వినికిడి. విరూపాక్ష ఫేమ్ కార్తీక్ దండు దర్శకత్వంలో రూపొందబోయే ఫాంటసీ థ్రిల్లర్లో తొలుత మీనాక్షి చౌదరిని అనుకున్నారట. ఇప్పుడా ఆ స్థానంలో శ్రీలీల లాకైనట్టేనట. ఇంతకు ముందు గుంటూరు కారంలో పూజా హెగ్డేతో కొంత షూటింగ్ చేశాక ఆమె ప్లేసులో శ్రీలీల వచ్చిన సంగతి మర్చిపోకూడదు. గుంటూరు కారం తర్వాత బాగా గ్యాప్ తీసుకున్న శ్రీలీల స్పీడ్ పెంచే ఆలోచనలో ఉంది. ఉస్తాద్ భగత్ సింగ్ షెడ్యూల్ ప్రకటిస్తే దానికి డేట్లు ఇవ్వాల్సి ఉంటుంది. ఈలోగా ధమాకా కాంబో రిపీట్ చేస్తూ రవి తేజతో నటిస్తున్న మాస్ జాతర మే 9 రిలీజైపోతుంది. అయితే రాబిన్ హుడ్ లో పెర్ఫార్మన్స్ కి స్కోప్ చాలా ఉందని టీమ్ పదే పదే చెబుతోంది.

# హాలీవుడ్ నటితో ధనుష్ టీం చర్చలు

ధనుష్ స్వీయ దర్శకత్వంలో రూపొందించి, నటించిన 'రాయన్'. తమిళ్, తెలుగులోనూ మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ఇప్పుడు ఓటీటీ ద్వారా అన్ని వర్గాల వారిని మెప్పిస్తోంది. అన్ని భాషల్లోనూ రాయన్‌కి మంచి స్పందన లభించింది. రాయన్ తర్వాత తన స్వీయ దర్శకత్వంలో మరో సినిమాను చేబోతున్నాడు. ఈ సమయంలోనే శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ధనుష్ 'కుబేరా' సినిమాను చేస్తున్నారు. ఇదే సమయంలో ధనుష్ కొత్త సినిమా కోసం చర్చలు జరుపుతున్నారు. హాలీవుడ్ లేటెస్ట్ సెన్సేషన్ అయిన సిడ్నీ స్వీనితో ధనుష్ టీం చర్చలు జరుపుతోంది. సిడ్నీ ప్రస్తుతం హాలీవుడ్‌లో మోస్ట్ వాంటెడ్ నటి. ఆమెతో ఎన్నో సినిమాలను చేసేందుకు ప్రముఖ ఫిల్మ్ మేకర్స్ దేశ విదేశాల నుంచి సంప్రదిస్తూ ఉంటారట. గతంలో ధనుష్ హాలీవుడ్ సినిమాలు చేశాడు. మరోసారి ఆయన హాలీవుడ్ సినిమాను చేయబోతున్నాడా లేదంటే ఆయన ఒక సౌత్ ఇండియన్ సినిమా కోసం లేదా హిందీ సినిమా కోసం ఆమెను సంప్రదించాడా అనేది తెలియడం లేదు. విషయం ఏంటి అనేది తెలియాలి అంటే కొన్ని రోజులు వెయిట్ చేయాల్సిందే.